కార్యకర్తలే వైఎస్సార్‌సీపీకి కొండంత అండ

- ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి
- అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- సీసీ రోడ్డుకు భూమిపూజ
- 142 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


సీసీ రోడ్డుకు భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే కొండంత అండ అని, ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు పేదలకు పెత్తాందర్లకు జరుగుతున్న యుద్ధమని, పేదలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలంగా నమ్ముతున్నారన్నారు. నవ రత్న పథకాలు, వలంటీర్ వ్యవస్థ సక్రమంగా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని, ఇందుకు ప్రతి కార్యకర్త నిజాయితీగా పని చేయాలన్నారు. గ్రామాల్లోను, పట్టణంలోను ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, అవసరమైతే ప్రతి పక్షాల ఓట్లు సైతం మన వైపుకు తిప్పుకునే విధంగా కష్టపడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. త్వరలోనే ఎన్నికల మేనిఫెస్టో విడుదలవుతుందని చెప్పారు. రెండు నెలలు శ్రమించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

పట్టణంలోని 14వ వార్డులో నూతన సీసీ రహదారికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి భూమిపూజ చేశారు. రూ.10లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎన్నో ఏండ్లుగా రహదారుల్లేకపోవడంతో వార్డు కౌన్సిలర్ చొరవతో సీసీ రోడ్డు కు భూమిపూజ చేసినట్లు చెప్పారు.

142 చెక్కులు పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయం

నియోజకవర్గంలో 142 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. శ్రీశైలం మండలంలో నలుగురు వ్యక్తులకు రూ.2086,000, ఆత్మకూరు మండలంలో 32 మందికి రూ.16,98,000, వెలుగోడు మండలంలో 37 మందికి రూ.20,35,000, బండిఆత్మకూరు 38 మందికి రూ.19,3000, మహానంది మండలం 27 మందికి రూ.15,10,000 ఇతరులకు రూ.6,50,000 చొప్పున రూ.80,92,000 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంతో ఇంత పెద్ద ఎత్తున ఎన్నడూ చెక్కులు పంపిణీ చేయలేదన్నారు. వెలుగోడు మండలం బోయరేవుల గ్రామానికి చెందిన ఓ బాలుడికి బెంగళూరులో రూ.21లక్షలతో వైద్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా సేవలు వర్తించని లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 1,012 జబ్బులకు మాత్రమే ఆరోగ్య శ్రీ వర్తించగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 3,600 జబ్బులకు వర్తింపజేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్‌చౌదరి, పువ్వాడి భాస్కర్, మహ్మద్ ఉశేన్, మున్నీర్ బాషా, విజయ్, నాగరాజు, అంజాద్‌అలీ, పార్టీ అధ్యక్షులు జయ్యద్ మీర్, రాజమోహన్‌రెడ్డి, ముంతల విజయభాస్కర్ రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మార్పు

వెలుగోడు: ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు పట్టణంలో ఆత్మకూరుకు నీటిని సరఫరా చేసే పంప్ హౌస్ వద్ద 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో నీటి సరఫరాలో తలెత్తిన ఇబ్బందులు తొలగిపోయాయని వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి కే.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ మార్పు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఈ రవీంద్రనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొత్తపల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్లో పనుల కారణంగా గురువారం 4 గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అబీద్ బుధవారం తెలిపారు. మండలంలో విద్యుత్ సరఫరాలో అప్,డౌన్ ను అధిగమించేందుకు కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బ్యాంకును అమర్చేందుకు చేయాల్సిన పనుల కోసం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మహానంది: మహానంది సబ్‌స్టేషన్‌లో నూతనంగా కెపాసిటర్ ఏర్పాటు పనుల్లో భాగంగా ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. వినియోగదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

క్లుప్తంగా

పైప్‌లైన్ పనుల పరిశీలన


బ్రాహ్మణకొట్కూరులో పైపులైన్ పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో నూతన పైపులైన్ నిర్మాణ పనులను గ్రామ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అయ్యపురెడ్డి, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, సురేష్ బుధవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు సమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవికి పూజలు



పాములపాడు: స్థానిక శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారి జయంతి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి, పూజలు చేశారు. కాయ, కర్పూరాలు సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

సారా విక్రేతల అరెస్ట్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం పరిధిలో నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు తెలిపారు. బుధవారం సీఐ మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు శ్రీశైలానికి చెందిన బాలరాజు, శివ అనే ఇద్దరు వ్యక్తులు 10లీటర్ల నాటుసారా కలిగి ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

గొర్రెల కాపరి అదృశ్యం


బోయ నరసింహుడు

మిడుతూరు: మండల పరిధిలోని చౌట్కూరు గ్రామానికి చెందిన ఓ గొర్రెల కాపరి అదృశ్యమైనట్లు భార్య ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు చౌట్కూరు గ్రామానికి చెందిన బోయ నరసింహుడు గత నెల 26న గొర్రెలు మేపేందుకు కూలికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో అతని భార్య లక్ష్మీదేవి చుట్టుపక్కల బంధువులు, గ్రామాలలో విచారించిన ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఉత్తమ మహిళా కండెక్టర్లకు ప్రశంసా పత్రాలు


మహిళా కండెక్టర్లతో ఆర్ఎం రజియాసుల్తానా

ఆత్మకూరు: ఆర్టీసీ డిపోకు చెందిన ఇద్దరు మహిళా కండెక్టర్లు ఈ ఏడాది అత్యధికంగా ఆదాయం తీసుకు రావడంతో జిల్లా ఆర్ఎం రజియా సుల్తానా ప్రశంసా పత్రాలను అందించారు. డిపోకు అత్యధిక ఆదాయం తెచ్చిన ముర్తుజాబీ, సుబ్బలక్ష్మిలకు ప్రోత్సాహక బహుమతులను, ప్రశంసా పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారిని డిపో మేనేజర్ మహేంద్రుడు అభినందించారు.

వంద పనిదినాలు పూర్తి చేయాలి

కొత్తపల్లి: మండలంలోని ప్రతి గ్రామంలో జాబుకార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు పూర్తిచేయాలని ఎంపీడీఓ జవహార్ బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు 3,175 ఉపాధికూలీల చొప్పున మార్చి మాసాంతానికి ఈ కూలీల సంఖ్యను పెంచుతూ 100 రోజుల పనిదినాల టార్గెట్ ను అధిగమించాలని ఆదేశించారు. పనిలో జాప్యం వహిస్తే చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి సిబ్బంది ఐటీడీఏ ఏపీఓ రాజు నాయక్, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి మహత్యంపై ప్రవచనం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై బాపట్ల, జిల్లెళ్లమూడి చెందిన వి.గణేష్. శ్రీనాథుని శివరాత్రి మహత్యంపై ప్రవచనాన్ని వినిపించారు. స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని, ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్య కళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రెగ్యులర్ చేయాలి

వెలుగోడు: వెలుగోడు పరిధిలోని తెలుగు గంగ ప్రాజెక్టులో పని చేస్తున్న టైం స్కేల్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం తెలుగు గంగ ప్రాజెక్టు యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. గడ్డం జయరాజు, ప్రతాప్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సీసీ రహదారికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న దృశ్యం

మిడుతూరు: మండలపరిధిలోని నాగలూటి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రహదారి నిర్మాణ పనులకు పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ తమిదల ఉషారాణి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.9 లక్షలతో సీసీ రహదారి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, నాయకులు ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, చిన్న పుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరీం, సుధాకర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం


మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డికి కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సంగయ్యపేటలో 10వ సచివాలయం పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో రోగులకు వైద్యులు షైనీ ప్రియాంక, శ్వేత, రాజశేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగనన్న పెద్ద పీట వేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజల ఆరోగ్య రక్షణ కవచం లాంటిదని చెప్పారు. శిబిరంలో 505 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలరు నాయబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్ట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గురు వైభవోత్సవం అవార్డులకు ఎంపిక


రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ

మహానంది: మహానంది దేవస్థానంలో వేదపండితులుగా పనిచేస్తున్న చెండూరి రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ గురు వైభవోత్సవం -2024 అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి గురువారం మంత్రాలయంలో అవార్డులు ఇవ్వనున్నారు. ఈ మేరకు మంత్రాలయంలోని యోగీంద్ర మండపంలో గురువారం జరిగే కార్యక్రమంలో వారికి అవార్డులు అందించి సత్కరించనున్నారు. వీరి ఎంపిక పట్ల మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి


మహిళలకు చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


జూపాడుబంగ్లా: మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని భావించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్లో వారికి పెద్దపీట వేశారని ఎంపీపీ సువర్ణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో వైఎస్సార్ చేయూత నాల్గొవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత మెగాచెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూ.. మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో 45ఏళ్ల పైబడిన 2,481మంది అక్కా, చెల్లెమ్మలకు రూ.4.65కోట్ల నిధులు వారి బ్యాంకుఖాతాల్లో సీఎం జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, ఏపీ డేగలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్, సురేష్, జంగాల సుంకన్న, చిన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి


రంగన్నను సన్మానిస్తున్న ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది

మహానంది: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సాధారణమని, విధి నిర్వహణలో వారు అందించిన సేవలే జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయని మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శ్రీశైలం దేవస్థానం నుంచి బదిలీపై వచ్చిన ఉద్యోగి రంగన్న మహానందిలో ప్రస్తుతం టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే రంగన్న బుధవారం మాతృసంస్థ అయిన శ్రీశైలం దేవస్థానానికి తిరిగి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి రంగన్నకు రిలీవ్ ఆర్డర్స్ అందించారు. అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర అవధాని, ఏఈఓలు ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ సిబ్బంది లక్ష్మయ్య, హరినాథ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ


కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: ముస్లిం శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మసీద్ పక్కనున్న ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సుధాకర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు పెద్ద పీట వేసిందన్నారు. ముస్లింల శ్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి నిధులు రూ.18 లక్షలు, మున్సిపల్ సాధారణ నిధులు రూ.6 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆశీస్సులతో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు ఎంపీ నిధులు వచ్చాయన్నారు. ఆత్మకూరు రోడ్డులో బీఎస్ఎస్ఆర్ నగర్‌లో 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ముస్లింల షాదీఖానాను రూ. 1.40 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. మళ్లీ జగనన్న సీఎం చేసుకుంటే మరిన్నీ సంక్షేమ పథకాలతో ఆర్థికంగా ఎదగవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూర్, మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు హమీద్, చాంద్‌బాషా, రవూఫ్, నాయబ్, కో ఆప్షన్ సభ్యులు గఫార్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు ఉస్మాన్‌బేగ్, అబుబక్కర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, స్థానిక నాయకులు ఆర్ట్ శ్రీను, వజీర్‌బాషా, ముతవల్లి అబ్దుల్ ఖాదర్, సలాంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంతమార్కెట్ వేలాల్లో తగ్గిన ఆదాయం

పగిద్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామ పంచాయతీ సంతమార్కెట్, బండిమెట్ట వేలాల్లో ఆదాయం తగ్గినట్లు ఈఓఆర్డీ నాగేంద్రయ్య తెలిపారు. బుధవారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి అధ్యక్షతన చేపట్టిన వేలాలు నిర్వహించామన్నారు. గతేడాది రూ. 83,200 పలికిన సంతమార్కెట్, బండిమెట్ట వేలాలు ఈ ఏడాది రూ.79,000లకు సంపత్‌కుమార్ పాట పాడి దక్కించుకున్నారని వెల్లడించారు. గ్రామ పంచాయతీకి రూ.4,200 ఆదాయం తగ్గిందని చెప్పారు. వేలం పాటల్లో పంచాయతీ కార్యదర్శులు వీరన్నయాదవ్, మల్లికార్జున, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని శాతనకోట గ్రామానికి చెందిన గొల్ల వెంకటరాముడు అనే వ్యక్తి గుండె పోటుతో మృతి చెందడంతో వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు గ్రామ సర్పంచ్ జనార్ధన్‌గౌడ్ తెలిపారు. బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశామన్నారు.

ఆర్థిక సాయం

జూపాడుబంగ్లా: నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందిన నల్లబోతుల రవణమ్మ(48) కుటుంబ సభ్యులకు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి, దినేష్, శ్రీనివాసులు, సురేష్, హుసేన్‌బాషా, వెంకటేశ్వరరెడ్డి, లింగస్వామి, తిమ్మన్న, శేషన్న, మద్దిలేటి రూ.5వేల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి వారి ప్రగాఢసానుభూతి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడి మృతి

జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటం రత్నమయ్య(68) గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకొన్న కర్నూలు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరెడ్డి గ్రామానికి చేరుకొని మృతుని పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అతని కుటుంబసభ్యులను ఓదార్చారు. అలాగే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జయశేఖర్‌రెడ్డి, అలీంబాషా, నాగేశ్వరరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, కొలమయ్య, బాలస్వామి, తదితరులు కాటం రత్నమయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

పోలీసుల కవాతు



వెలుగోడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో బుధవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్, పాతబస్టాండు, ఎస్సీ కాలనీలో పోలీసులు కవాతు నిర్వహించారు. పాతబస్టాండులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూరు సీఐ నాగభూషణం మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మకూరు ఎస్ఐ నారాయణరెడ్డి, సెంట్రల్ స్పెషల్ పోలీస్ ఫోర్సు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

నందికొట్కూరు రూరల్ : గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రకాశ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు, అల్లూరు, కోళ్లబావాపురం, దామగట్ల గ్రామాల్లో ఎస్ఐ నాగార్జున, బీఎస్ఎఫ్ ఎస్.ఐ మోహన్‌రామ్, సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు.

ఏడుగురిపై బైండోవర్ కేసు

మహానంది: బసవాపురం గ్రామానికి చెందిన ఏడుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. శ్రీనివాసులు, కోటకొండ రహిమాన్‌తో పాటు మరో ఐదు మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. వీరిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి రూ. రెండు లక్షల సొంత పూచీకత్తుపై విడుదల చేశామన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచామన్నారు.

కొత్తపల్లిలో రెండు పరీక్ష కేంద్రాలు

కొత్తపల్లి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలో రెండు సెంటర్లకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు పరీక్షల నిర్వహణ అధికారులు ఇబ్రహీం, రఘుస్వామి బుధవారం తెలిపారు. ఈనెల 18 నుంచి 27 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుపుతున్నట్లు చెప్పారు. మండలంలో గతంలో కేవలం ఒకే సెంటర్ ఉండేదని, ఈ ఏడాది కొత్తపల్లిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, గోకవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 370 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.

పంచాయతీ సెస్‌లతోనే గ్రంథాలయాల అభివృద్ధి


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కార్యదర్శి కిశోర్

వెలుగోడు : గ్రామ పంచాయతీలు ఇచ్చే సెస్‌లను గ్రంథాలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు గ్రంథాలయ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు సెస్ సక్రమంగా చెల్లించి గ్రంథాలయాల అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని బుధవారం కిశోర్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 10 కోట్ల సెస్ నిధులు గ్రామ పంచాయతీలు బకాయి పడ్డాయని తెలిపారు. జిల్లాలో 10 భవనాల నిర్మాణాలు జరుగు తున్నాయని, ఇంకా 20 వరకు గ్రంథాలయాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సుమలత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందిన, అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారి కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి శ్రీశైలంలో పంపిణీ చేశారు. శ్రీశైలానికి చెందిన గ్రంధిశిల లక్ష్మీరాజ్యంకు రూ.1,38లక్షలు, మాలపాటి వెంకటరమణకు రూ.90వేలు చెక్కులను అందజేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని శిల్పా భువనేశ్వరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుపై హర్షం


సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచడం హర్షించదగ్గ విషయమని మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ.15 వేల నుంచి రూ.21 వేలకు పెంచడంతో సీఎం వైఎస్ జగనన్న చిత్ర పటానికి మున్సిపల్ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు జీతం పెంచడంతో పాటు ప్రమాదంలో చనిపోతే రూ. 30 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి రూ.20 లక్షలు, అంగవైకల్యానికి రూ, 10 లక్షలు బీమా కల్పించడంతో కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షకూర్, కౌన్సిలర్లు లాలు ప్రసాద్, చాంద్‌బాషా, రవూఫ్, నాయకురాలు సులోచనమ్మ, పట్టణ నాయకులు రాజు, ఆర్ట్ శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ కేసులో మహిళల అరెస్ట్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో మహిళల వద్ద నుంచి గొలుసులు చోరీ చేసిన ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసినట్లు శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు తెలిపారు. బుధవారం సీఐ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 10న రథోత్సవం రోజున శ్రీశైలానికి చెందిన కురువ కృష్ణమ్మ మెడలో నుంచి 40గ్రాముల బరువు, రూ.2.40లక్షల విలువైన బంగారు తాళిబొట్టు, గొలుసును చోరీకి గురైందన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు. బుధవారం శ్రీశైల ముఖద్వారం వద్ద హైదరాబాద్‌కు చెందిన హతిగేడి లక్ష్మి, నెల్లూరుకు చెందిన పశువుల మరియమ్మ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేశామని అంగీకరించారని చెప్పారు. వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద బంగారు తాళిబొట్టు, గొలుసును స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును ఛేదించిన ఒకటవ పట్టణ కానిస్టేబుల్స్ గురవయ్య, శివమహీంద్రారెడ్డి, మహేష్, బాలకృష్ణ, శంకర్‌రెడ్డి, నాగవేణిలను సీఐ అభినందించారు.

విద్యార్థులకు పరీక్షల కిట్ల పంపిణీ


విద్యార్థులకు పరీక్ష కిట్టును అందజేస్తున్న జాయ్‌పీస్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు

పాములపాడు: స్థానిక ఏఎస్ఆర్ జెడ్పీహెచ్ స్కూలులో 10వ తరగతి విద్యార్థులకు జాయ్‌పీస్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షల కిట్లను బుధవారం అందజేశారు. సొసైటీ సభ్యులు నాగరాజు, శ్రీకాంత్ మాట్లాడుతూ త్వరలో 10 తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందించామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 80 మంది విద్యార్థులకు ప్యాడ్, పెన్ను, పెన్సిల్, స్కేలులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాహుల్, గంగాధర్, శివన్న, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ఆత్మకూరు: పట్టణంలోని సమీకృత వసతిగృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష సామగ్రిని బుధవారం గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కృషి పట్టుదల క్రమశిక్షణలో చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, హనుమంతు నాయక్, వెంకటేశ్వర్లు, రవి, శీను, కృష్ణయ్య, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యం


గువ్వలకుంట్ల ఎస్సీకాలనీలో మట్టిరోడ్డు పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఏఈ రామచంద్రయ్య

కొత్తపల్లి: గ్రామాలలో సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పీఆర్ ఏఈ రామచంద్రయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు సోమల రవీంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో అంతర్గత మట్టిరోడ్లు వేయించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న దృఢ సంకల్పంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే గ్రామంలో 4.9 లక్షల వ్యయంతో ఎస్సీకాలనీలో మూడురోడ్లు, ఎస్సీ కాలనీ నుంచి ఓసీ కాలనీకి ఒక రోడ్డు బిలుకు, మట్టితో రోడ్లు వేయిస్తున్నామని చెప్పారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాండునాయక్ తదితరులు ఉన్నారు.